
నారాయణ శతకము



సింహపురి ముద్రాక్షరశాల నెల్లూరు.

1924.

వెల 0-3-6



ఉపోద్ఘాతము

అనేకవత్సరములనుండి [illegible] పాశ్చాత్యులు తెలియఁ
జేసిన [illegible] ఆత్మానాత్మవివేచన [illegible]
[illegible] తెలిసికొని [illegible]
[illegible] పండితులు [illegible]
[illegible] యొక్క [illegible]
[illegible] తెలియు, [illegible]
[illegible] మనము [illegible]
[illegible] పోవలెను. [illegible]
[illegible] యీ [illegible] నెత్తురు [illegible]
[illegible] యీ [illegible]

మూలిన శరీరమును పోషించుటయును తర్వాత యీపాతుకుటయును విడచి యితరజీవులతోడ్పాటు చనిపోవడమున్న విచారించగా మృగ పశుపక్షిమి కీటకములతో సమమని చెప్పుటకు యేమిన్ని సందేహము లేకున్నది. అట్లయిన మనపూర్వులు నరజన్మశ్రేష్టంబని చెప్పినమాట ఉత్తదవునా లేదు, యెట్లనగా వ్యాసులు వాల్మీకులు వశిష్టులు భరద్వాజులు గౌతములు అత్రిజనకజ విభీషణ ప్రహ్లాద అంబరీష శుక శౌనక పరిక్షిత్తు ఖట్వాంగద రుక్మాంగద అర్జున విశ్వామిత్ర అమార్గిర అజామిళ శబరి కుచేల భృగుడుమృకండు హనుమంతుడు గయుడు సానందుడు కణ్వ గాంగేయ బలి నారద తుంబురుడు మొదలుగాగల పూర్వపు మహానుభావులు గాక యిటీవల కలియుగములో ప్రసిద్ధిజెందినమహానుభావులు బ్రహ్మంగారు పోతులూరయ్య సిద్ధయ్య మస్తాను హజరత్తు మీరయ్య పెద్దదాను రామదాను కబీరుదాను కమాలుదాను కాళిదాను చిక్కయ్య శంకరుడు సారంగధరుడు వెంగమ్మగారు వేమనగారు యీశ్వరమ్మగారు గోవిందమ్మగారు నాసరుగారు జ్ఞానానందులు సత్యానందులు నిత్యానందులు సదానందులు సక్కుబాయి మీరాభాయి రామాభాయి గోవిందయ్య గోరాభాయి మొదలుగాగల యిటువంటిమహానుభావులు యికనెందరో కోట్లకొలది నిత్యానిత్యమును విచారించి జగద్వ్యాపకమైన పరమాత్మని స్వరూపములో ఐక్యసంధానులయి తరుగులేని నిత్యానంద పరిపూర్ణామృతమును పానముచేయుచున్నారట యిన్నిజీవులున్న మనుజులే మోక్షము జెందిరి. గాని యితరజీవులేవియును మోక్షమును జెందినట్లుల వినబడదు గాని యిప్పుడు మనకండ్ల యెదుటగాని చూచినవారు గాని లేదు యెవ్వరు చెప్పనులేదు. గాన నరజన్మమే మిగుల శ్రేష్టంబని చెప్పుటకుచెల్లినది గనుక నరులు విచారించవలసిన యోచనయొక్కటి మనము మన కండ్లయెదుట యొకస్త్రీ గర్భమునుంచి మరియొక

బాలికయో బాలుడో వచ్చుటను చూచుచున్నాముగదా ఆబాలికు యాగర్భములోనికి నెట్లువచ్చె నాగర్భముచేరకమునుపు యెచ్చటనుండెను. తల్లిగర్భము చేరనంతెగదా శరీరమువచ్చి రూపమాయె తత్పూర్వము నాతనికి రూపమెట్లుండె పోని అట్లేకదా మనము మన తల్లి గర్భములోనుంటిమి. మనము మన తల్లిగర్భమునకు రాకముందెక్కడనుంటిమి సరే పుట్టితిమి బాల్యమందున యేమియు తెలియక మందుడేల తర్వాత యవ్వనంబున పడకామ మోహములచే నిండియుండనేల కౌమారమున సంసార జలధిలోపడి ద్వంద్వాద్వంద్వములు గారాగారములు సుఖదుఃఖములు కలిమిలేములు మొదలుగాగల యాశలలోపడి యేడ్వనేల వార్ధిక్యమున శరీర అవయవములు బలహీనమై విషయ సౌఖ్యంబునేమియు నందక పరసుఖమింతైనలేక చచ్చెదనేమోయను భయముగలిగి మృత్యువునకు దండముబెట్టుచు యికనట నాటకంబని తోచక యిట్టి దుస్తరమయి దుఃఖస్వరూపమైనట్టిదియు నైన యీబ్రతుకే కోరుచు యీశరీరమును విడుచుటకు యిష్టపడక కష్టపడనేల యిట్లుండగనే కాలపరిమాణము పూర్తియై చనిపోయెను. యీశరీరము మన్నునోలేక అగ్నిలోనైనను కలసిపోయెను. యాశరీరములో యుండియున్న జీవియెందుబోయెను. యిట్టిమర్మము తెలిసినవారే మానవులు లేకుండిన దానవులట యిట్టిమర్మ మెరంగినవారే మనుజులు లేకుండిన దనుజులట యిట్టిజ్ఞానము వహించినవారే నరులట లేకుండిన తరులట యిట్టిమాయనువర్జించి సాధించిన మహానుభావులకు నిత్యసుఖమట నిత్యానందమట నిత్యమంగళమట యిట్టిబూటకమును వర్జించలేక తిరిగెడి మూఢాత్ములకు నిత్యదుఃఖమట నిత్యనరకమట నిత్యవ్యసనమట.

సత్యము. సత్యము. సత్యము.

గ్రంథపోషకులు

[illegible] కోటప్రాయం | అక్కయ్య [illegible]
[illegible] గ్రామం. | [illegible]
[illegible] గారు | [illegible] గారు
[illegible] గారు | [illegible] గారు
[illegible] గారు | [illegible]
[illegible] | [illegible]
[illegible] గారు | [illegible] గారు
[illegible] గ్రామం | [illegible]
[illegible] గారు | [illegible] గారు
[illegible] శ్రీ [illegible] గారు | [illegible] గారు
[illegible] గారు | [illegible] గ్రామం.
[illegible] గారు | [illegible] గారు
[illegible] గారు | [illegible] గ్రామం.
[illegible] గ్రామం | [illegible] గారు
[illegible] గారు | [illegible] గ్రామం.
[illegible] గారు | [illegible] గారు
| [illegible]
| [illegible] గారు



ఓం.

శ్రీ గురుభ్యో నమః

నారాయణార్యశతకము

సీ॥ శ్రీమీరమాస్గురు సేవింతు సేవింతు
భజియింతు పితరుల పాదములను
విఘ్నేశ్వరునిమది వినుతింతు వినుతింతు
శరణుజేసెదతల్లి శారదాంబ
వేదాంత పండితులాదికవులభక్తి
మాకులితరకముల మొక్కువాడ
ప్రాసంబుయతిగణంపదమే నెరుంగను
తప్పులెంచెదమన్న ఒప్పులేదు

తే॥ జ్ఞానదయయుంచి నామీద కరుణజూపి
పదమునకు నర్థభావంబె పారజూచి
తప్పులుండిన దిద్దుకో దైవమనుచు
ఆత్మసమ్మతి నారాయణార్యనిన్ను॥

సీ॥ జగతిలో వెలనుండు జనసంఘమునకెల్ల
నరయ వందనము బెట్టి యభినుతింతు
క్షితినలోపలనుండు స్త్రీపురుషులకెల్ల
సాష్టాంగములు జేసి సంతరింతు
మహిలో నగలయట్టి మనుజవరులకెల్ల
తగ పరిణామంబులు తనియనిడుచు
తలపైని జన్మించి వెలయు జీవులకెల్ల
వందనంబులు జేసి వేడినుతింతు

తే॥ అవనినిండు జలఘటము లన్నినిండె
అటుల పరమాత్ముడీ ఘటాలన్ని నిండె
వేరు లేదు జ్ఞానంబు విడువుమనగ
ఆత్మసమ్మ్రతి నారాయణార్య నిన్ను॥ 2

సీ॥ నినువేడినానయ్య నను గావరావయ్య
నీ దాసుడను బ్రోవు నీకు శరణు
కడతేర్చ రావయ్య కారుణ్యమీవయ్య
కాపాడవేమయ్య ఘనుడ శరణు
నీ దాసులను నేల నీకింత లాపేల
నాపాలవాలోక శ్రీధ శరణు
ఆనందమును గూర్చ అనలంబు చల్లార్చ
అచలంబు చేకూర్చ ఆర్య శరణు

తే॥ దుఃఖజాలంబులందోర్చు దొరవు శరణు
నిర్మలానంద హృదయుండ నీకు శరణు
జగము సమముగ జూచునో స్వామి శరణు
ఆత్మసమ్మ్రతి నారాయణార్య నిన్ను॥ 3

సీ॥ నారాయణా నిన్ను నమ్మియుండినగదా
దుఃఖస్వరూపంబు తొలగిపోవు
నారాయణా నిన్ను నమ్మియుండినగదా
యెన్నడులేవట్టి యెఱుకగలుగు
నారాయణా నిన్ను నమ్మియుండినగదా
దాసులహృదయంబు తాపమణగు
నారాయణా నిన్ను నమ్మియుండినగదా
పాపపుణ్యములవేళ పరచగలుగు
తే॥ కాచిరక్షించ మీయట్టి ఘనుడులేడు
పూనికేడితి మఱుసారి పుట్టకుండ
పదవిదయచేయుమయ్యా మీపాదమాన
ఆత్మనమ్మితి నారాయణార్య నిన్ను॥ 4
సీ॥ నారాయణా నిన్ను నమ్మికొల్చెదనయ్య
మనసు నేకముజేయు మార్గమేది
నారాయణా నిన్ను నమ్మికొల్చెదనయ్య
దొంగలార్గురిబట్టి త్రోవయేది
నారాయణా నిన్ను నమ్మికొల్చెదనయ్య
కర్మకాండముయొక్క క్రమమదేమి
నారాయణా నిన్ను నమ్మికొల్చెదనయ్య
పుట్టుగిట్టలసంది గుట్టుదెల్పు
తే॥ హోమకర్మహోగాని నాకెప్పుడైన
ధనధాన్యముమీద నే తగులుకొనను
భార్యపిల్లలపై భ్రమ వ్యాసనమునగ
ఆత్మనమ్మితి నారాయణార్య నిన్ను॥ 5

సీ॥ పెద్దలంచును నేను పెట్టినట్టులకాదు
నిలుకడగా మది నిలుపవలయు
చల్లితిమని చేను చల్లినంతనెగాదు
కనిపెట్టికలగర్లు గట్టవలయు
తడిపినంతనెగాదు తగులుకాలమున దాని
తిన్నతిన్నగా కల్పు తీయవలయు
తీసినంతనె చేని త్రోసివేయగరాదు
కాచియుండినపొట్ట తరుకుణాను
తే॥ పెన్నుతీసియూపండిన వెనుక తాను
పేదవారికి భిక్షము పెట్టినట్లు
సాధుసేద్యంబుయీతీరు సౌఖ్యమనగ
ఆత్మసమ్మృతి నారాయణార్య నిన్ను॥
సీ॥ పరకాంతలను జూడ బహుసంభ్రమంబాయె
పెరసొమ్ములను పొడిచెల్లనాయె
పోయెపోయెను మతి పొలిమేర దాటెను
మతిలేకయున్నాళ్ళు వెతలబడితి
సత్యంబుయొక్కడ సాధించగాలేక
అజ్ఞానతమసములో అణిగియుండె
మొన్ననిన్నటిబోధ యున్న దెరుగనుస్వామి
పారిపోయెడిమతి పట్టుబడిరి
తే॥ యిట్టి యానందమును నేను యెన్నడెరుగ
మీరుచెప్పిన యాజ్ఞను మిగిలినదున
నిఖిలమును జూపు గురువులు సేవయించు
ఆత్మసమ్మృతి నారాయణార్య నిన్ను॥

సీ॥ నీతివాక్యము నోట నిలిచిచెప్పని వాని
జన్మంబు జన్మమే జగతిలోన
భక్తి మార్గము లేక భాగ్యముండిన వాని
జన్మంబు జన్మమే జగతిలోన
గాయత్రిమంత్రంబు ఘనత తెలియని వాని
జన్మంబు జన్మమే జగతిలోన
తల్లిదండ్రులమాట దాటెడి వందుల
జన్మంబు జన్మమే జగతిలోన

తే॥ తెలియనటువంటివారికి తేటపడదు
దీనిభావమ్ము నెరిగి దివ్యవరులు
పరమపదవిని జెందంగ పాత్రలనగ
ఆత్మసమ్మతి నారాయణార్య నిన్ను 8

సీ॥ నారాయణుని బోధ నమ్మియుండిన చాలు
సామవేదము నీవు చదివినట్లు
నారాయణుని బోధ నమ్మియుండిన చాలు
నిలయజుర్వేదంబు దెలిసినట్లు
నారాయణుని బోధ నమ్మియుండిన చాలు
ఋగ్వేదంబు పఠించినట్లు
నారాయణుని బోధ నమ్మియుండిన చాలు
సకలపూజ లెరంగి సలిపినట్లు

తే॥ వాదమేలయథర్వణ వేదమిదియె
అనుచు పెద్దలునీరీతి అనతియ్యె
నిశ్చయంబుగ మనసును నిల్పలేక
ఆత్మసమ్మతి నారాయణార్య నిన్ను॥ 9

సీ॥ అజ్ఞానియొకటిరయే నజ్ఞానియొకటిరయే
అష్టమదముల భేద మంతె గావి
అజ్ఞానియొకటిరయే నజ్ఞానియొకటిరయే
షడ్గుణంబులు లేక పమసి పోవ
అజ్ఞానియొకటిరయే నజ్ఞానియొకటిరయే
పంచేంద్రియంబులు భక్ష్యమైన
అజ్ఞానియొకటిరయే నజ్ఞానియొకటిరయే
మానాభిమానముల్ మాయమైనం

తే॥ జ్ఞాని అజ్ఞానియొకటిరయే జ్ఞాతవేరు
దేవము దాల్చ అజ్ఞాని వెతలనిడునెవు
భాష నేర్చిన బాధలు బాయవనగ
ఆత్మవస్మృతి నారాయ ణాఖ్యనిప్పు 10

సీ॥ ప్రాణనాధునిమీద పంతగించినసతి
యమునిచేతులయందు యాతనొందు
ప్రాణనాధునిమాటః పాటించినసటి
కోరికకష్టంబు కోలుడెరుగు
ప్రాణనాధునిబట్టి పలుమాటలడిగిన
కొమ్మ కాటున చిత్రనుప్పుడెరుగు
ప్రాణనాధునిమది పాలించికలియని
మగువ జేసిన మేలు మరటిపాలం

తే॥ యావిదలందరయును మగువ యొక్క రక్షకరం
తెలిపికొనుచుమ శాంతంబు దెప్పుకొనుడు
ప్రాణనాధుడె దైవంబు భామకనగ
ఆత్మనవిస్మృతి నారాయణాఖ్యనిప్పు॥ 11

సీ॥ కల్లులో ప్లైలుకప్పి కోళ్ళను వండించి
భక్షించు బహుదొంగ భడవలకును
చిన్నపెద్దలమాట చెవిబెట్టకెల్లప్డు
చీట్లాటలాడిన చెనటులకును
వేసారకెల్లప్డు వీసానికొక్కొక్క
సారాయి త్రాగెడి వ్యసనులకు
ఆయాసమును లేక అల్లవాటు విడలేక
పరకాంతలను గోరు పాపులకును

తే॥ విడువబోవదు దుఃఖము వీరి నెన్నడు
వీరిముఖమును వీక్షించు వారికెప్పుడు
దుఃఖశమనంబు చెప్పుడెం దోచునగగ
ఆత్మనమ్మితి నారాయణాచార్య నిన్ను॥ 12

సీ॥ ఇన్నియుగంబులు నెట్లుగడిచెనో
కలియుగంబును నేను గాంచినాను
ప్రథమపాదమునందె భయముగల్గెను నాకు
మంచిజన్మమునిచ్చి మంచితావు
కోరకున్ననుగాని వైరంబుగల్గెను
బంధుకోటులకింట భయముగలుగు
వేగులేచినద్దాది విధవిధ రతులకాని
వేదశ్రుతులనేవ వినగరాదు

తే॥ మంచివారికి మర్యాద మానుకొనెను
మాయమాటలు నిలయుందు మంచివారో
కల్లలాడుచు కాలంబు గడపలేక
ఆత్మనమ్మితి నారాయణాచార్య నిన్ను। 13

సీ॥ రామనామము నోటరానట్టి రంగమ్మ
చెంగమ్మ నెన్నికల్ చేయుచుండు
అచ్చమ్మ పిచ్చమ్మ ఆదెమ్మ మాటలు
అన్నమైనను లేక ఆడగలరు
పోలమ్మ రామమ్మ పొయ్యికాడం జేరి
కొఱగానిమాట లూ కొట్టగలరు
కొంటమ్మ అవల కోటమ్మ యీవల
కనుసైగతో మాట కానగలరు
తే॥ మంచిసెబ్బర లేనట్టి మాటలెల్ల
లోభమే గాని యుండదు లాభమనగ
చూచిచూచియు యెన్నాళ్ళు సుఖములేక
ఆత్మవిస్మృతి నారాయణార్య నిన్ను॥ 14

సీ॥ శాంతంబుగా నోట శంకరాయన్నను
నారాయణాయన్న నర్థమొకటె
కేశవాయను పల్కు గేరిచెప్పిన దాని
హరిహరి యనుమాట అర్థమొకటె
పరమాత్మ తేజంబు భావమందున నిల్పి
మనను సేకముచేయు మాన్యులకును
పల్కు వేరగుగాని పరమార్థ మొక్కటె
మతములెన్ని లస న్మతులకెల్ల
తే॥ యెందుజూచిన చైతన్య మెఱుకచేత
భేదమింతైన లేకయే బాధలేక
వెలయుచున్నారల మది వెతలుమాని
ఆత్మవిస్మృతి నారాయణార్య నిన్ను॥ 15

సీ|| [illegible] నిండియుండినవాలు
[illegible]
[illegible] నారాయణ [illegible] యుండినవాలు
[illegible] సారవెలుడు [illegible]
[illegible] నిండియుండినవాలు
[illegible] రూపువాడు
[illegible] నిండియుండినవాలు
[illegible] వెంట [illegible]

తే|| [illegible] కేవిగాని
[illegible]
[illegible] పంచెవయ్య
[illegible] నారాయణ [illegible] ॥ 16

సీ|| [illegible]
[illegible]
[illegible] కండి
[illegible] మండి
వాయు [illegible] మందారి లేదమ్మ
[illegible]
[illegible]
[illegible]

తే|| [illegible]
[illegible] గిరించు [illegible]
[illegible]
[illegible] నారాయణ [illegible] 17

సీ॥ అరయాంగసంసార మగ్నిచండముగదా
గురుబోధవిన్నట్టి గుణాల చెప్పుడు
పరకాంతలనుజూచి భయముగల్గనుగదా
గురుబోధవిన్నట్టి గుణాల చెప్పుడు
జీవహింసయుచేయ చేతులాడవుగదా
గురుబోధవిన్నట్టి గుణాల చెప్పుడు
పెద్దలసేవయే భాగ్యగోనుదురుగా
గురుబోధవిన్నట్టి గుణాలు చెప్పుడు।

తే॥ గురువ్రబోధలువిన్నట్టి గుణాలునెల్ల
నిట్టిగుణములనీయందు నిలుపవలయు
సద్గుణంబులులేక దుస్సాధ్యమనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 18

సీ॥ రామనామమునోట రాబల్కకెల్లను
నిలకడగామది నిలుచుకోరకే
జపమాలమంత్రంబు త్రిప్పిగొరుటనెల్ల
నిలకడగామది నిలుచుకోరక
శివరాత్రిపండుగల్ చేయుచుండుటనెల్ల
నిలకడగామది నిలుచుకోరక
దానధర్మంబులు తగజేయుటెల్లను
నిలకడగామది నిలుచుకోరకె

తే॥ కోర్కెలోనుండు మనసుకు కోమకొదువె
కోర్కెలేనట్టిమనసుకు కోరికలేదు
కోరికలేనట్టిపదవని గోరినావె
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 19

సీ॥ నారాయణాయంచు నోరారఁ బిల్చిన గాదు
కనదే ప్రియముగ నిల్చి కాల్పనలయు
నారాయణాయంచు నాలుకఁ దాఁకిన గాదు
ఘోరితనేత్రబి పేర్చు కష్టములయు
నారాయణాయన్న నానావిధము గాదు
శత్రుంబు నమనము గా కలుషము
నారాయణాయన్న సాయాయము గాదు
త్వత్ప్రియముగాచి తరచువలయు
తే॥ గోముఖ్య నలుపాదిగాగల యెనుగుపోను
జయాలై బ్రహ్మాండభుంచుమ భావమెంచు
యుదిగోనమనసభావంబు యెంచుకొన్నఁగ
ఆత్మనమ్మితి నారాయణాఖ్య నిన్ను 20
సీ॥ నారాయణా నిన్ను నమ్మినందుకు నేను
నష్టిపదనిధిని న్యాయమయ్య
దైవంబు నీవంచు దనసనమ్మిన వాని
నిటు చేయు నాయమందు నేమి తప్పు
తలిదండ్రి నీవంచు తమపాపములనమ్మ
తనయుని నిటువంటి తప్పదేమి
తనయుని యందున్న తప్పులు బాకిరింప
తండ్రికి చెల్లునా ధరణిలోన
తే॥ తనయు నెపనేనైన తప్పులున్న
తత్క్షణంబున శిక్షించ తండ్రికగును
నీవు విచినవిడలేను నిన్ను నేను
ఆత్మనమ్మితి నారాయణాఖ్య నిన్ను 21

సీ॥ లేలేదు లేవయ్య లేదుంటె పోవయ్య
యీరీతియాగడంబు లేమొనర్చేవు
చెడ్డవాడనుకుంటె చెప్పిపోవగరాదు
చెప్పిపోయిన నేమి చేయువాడ
తండ్రికి పదుగురు తనయులుండినగాని
యెచ్చుతక్కువ మది నెంచబోడు
అందరియేలను నాడు నన్నొక్కడిని మిటువంటె
మాయందు విరాళి మానుతగదు
తే॥ మరువలేనయ్య నీరూపు మానసంబు
కరుణజూడుము మాయందు కనికరమ్ము
నీదు నామంబు పానంబు నిత్యమనుచు
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 22
సీ॥ అష్టమదంబులు అంటియుండినగదా
నను గావమని నిన్ను నమ్మగలిగె
షడ్గుణంబులు నన్ను చంపుచుండగగదా
నను గావమని నిన్ను నమ్మగలిగె
మూడీషణలు నన్ను ముంచుచుండగగదా
నను గావమని నిన్ను నమ్మగలిగె
పంచేంద్రియంబులు చంచలించగగదా
నను గావమని నిన్ను నమ్మగలిగె
తే॥ వీనినడుమను నేజిక్కి నసుగుచుండి
యెటులచూచిన దుఃఖంబు యెక్కువాయె
చేదుకోవయ్య నీచెంత చేరియుందు
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 23

సీ॥ పక్వాన్నంబులు లేని పాకంబు నీదిప్పు
చవిలేదు కాబట్టి చనరు యిటకు
మాహాత్మ్యములు లేని మురిపెంపు నీదిప్పు
చవిలేదు కాబట్టి చనరు యిటకు
అద్భుతరసంబులు అంటని నీదిప్పు
చవిలేదు కాబట్టి చనరు యిటకు
వాదవిశేషము లేక పట్టుపడిన నీదిప్పు
చవిలేదు కాబట్టి చనరు యిటకు

తే॥ ఆయగంబియొపాసకం బనెడివారు
పాలిమీగడను నాపేక్ష వలెగబోయు
కొంచె వాడగపాలుసె యెక్కువనగ
ఆత్మ నమ్మితి నారాయణార్య నిన్ను 24

సీ॥ చూపితే బ్రహ్మంబు చూపంగవలెగాని
వేరు మాపులు చూపు వెర్రితనము
నడచితే గురువెంట నడువంగవలెగాని
వేరుబాటల నడ్డ వెర్రితనము
ఆడిన సత్యంబు లాడంగవలెగాని
వేరుమాటలు నాడ వెర్రితనము
పాడిన తత్వంబు పాడంగవలెగాని
వేరుపాటల పాడ వెర్రితనము

తే॥ వినగవలెనన్న సద్బోధ వినగవలయు
చనగవలెనన్న చక్కగ చనగవలయు
నమ్మవలెనన్న గురుమాట నమ్మమనగ
ఆత్మ నమ్మితి నారాయణార్య నిన్ను 25

సీ॥ పరకాంతగనినంత భ్రమపడి చూచెడిమది
గురుపాదములునమ్మి కుదురబోదు
సత్యంబు చెప్పను సంకోచపడునది
గురుపాదములనమ్మి కుదురబోదు
అన్నదమ్ములనుంచు ఆపేక్షపడుమది
గురుపాదములనమ్మి కుదురబోదు
పరులను దూషించు పనికిమాలినమది
గురుపాదములనమ్మి కుదురబోదు.

తే॥ జీవరాశిని సమముగా భావమెంచు
మనమె తప్పక బ్రహ్మంబు మార్గమదియు
యితరమార్గంబులన్నియు చెక్కపసగ
ఆత్మనమ్మితి నారాయణార్య నిన్ను 20

సీ॥ సతిగమల్ పాడుచు సంచలించెడిమది
నిశ్చలంబుగ దేవు నెరుగబోదు
యిరుగుపొరుగులపోరు వినిసంబ్రపడుమది
నిశ్చలంబుగ దేవు నెరుగబోదు
తనకుమించినపనికి త్యాగపడునామది
నిశ్చలంబుగ దేవు నెరుగబోదు
కష్టమొచ్చినవేళ కలకజెందెడిమది
నిశ్చలంబుగ దేవు నెరుగబోదు

తే॥ నిష్టగలిగియు నీయందు నిలుపుమనసు
యిట్టివిషయంబులన్నియు విడిచిపెట్టి
యేకదృష్టినిమనసుకు యెరుగజేయ
ఆత్మనమ్మితి నారాయణార్య నిన్ను

సీ॥ స్థూలదేహంబునిం చూడంగ లేదాయె
సూక్ష్మదేహమునిన్ను జూడలేదు
కారణదేహంబు కానంగలేదాయె
జాగ్రతనీరూపు చాటలేదు
స్వప్నంబునీపేరు వచియింపలేదాయె
ఆమరూపమునుసుషుప్తి తగలబోదు
యింకెన్నిమీరూపు లెంచగ వేమయ్య
యేలాగు వెతికితే దొరుకపడును

తే॥ యిన్నిలేనట్టిమార్గంబు యేపాయదియె
తన్ను దెలిసినతురీయంపు తత్వమునను
నాకుజెప్పంగమీపై మనంబునుంచి
ఆత్మసమ్మతినారాయ ణార్యనిన్ను 28

సీ॥ గ్రంథంబులన్నియు కలయచూచినగాని
గురువుచూపినబాట గురుతుగాదె
వేదంబులన్నియు వెతికిజూచినగాని
గురువుజూపినబాట గురుతుగాదు
సకలశాస్త్రంబులు చదివిచూచినగాని
గురువుజెప్పినబాట గురుతుగాదె
గాయత్రిమంత్రంబు ఘనభావమునుజూడ
గురువుజూపినబాట గురుతుగాదె

తే॥ మనసులోనుండుమర్మంబు మానలేక
వెదకిసాధించ నేమియు వేరులేదు
వేదచలనంబులన్నియు వెరలటన్న
ఆత్మసమ్మతినారాయ ణార్యనిన్ను 29

సీ॥ తిథివారనక్షత్ర తెరఁదీసివేయగా
సమరసభావంబు సరళిగాదె
గొప్పకొద్దులనెడి గోడడ్డులేకున్న
సమరసభావంబు సరళిగాదె
తూర్పుపడమరయన్ మార్పులులేకున్న
సమరసభావంబు సరళిగాదె
మానాభిమానమన్ మడుఁగడ్డులేకున్న
సమరసభావంబు సరళిగాదె

తే॥ యివియెమాయకు హేతువై వెలయుచుండు
జరుగవలెనయ్యాయివిలేని స్థానమునకు
విడుబోకన్నఘనమంచు యెరుగజేయ
ఆత్మసమ్మ్రతినారాయ ణార్యనిన్ను 30

సీ॥ భార్యపిల్లలమీద భ్రమలియుండునుకొంత
సొమ్ములులేవంచు సొలయుకొంత
భూములులేవంచు పొరపాటుసనుకొంత
గొడ్డుగోదలచింత గొడవకొంత
యిండ్లులేవనికొంత యీర్ష్యంబుమరికొంత
ధనములేదనికొంత ఘనముకొంత
గురువుదొరుకకకొంత గురినిల్వకనుకొంత
చిత్రంబులనుకొంత చిక్కుకొంత

తే॥ కొంతకొంతంచునిదిజీవ కొల్లబెట్టి
మనసుయీరీతిచెప్పుచు మాపుగడపు
పగలుయీరీతిజెప్పియు పాడుచేయు
ఆత్మసమ్మ్రతినారాయ ణార్యనిన్ను 31

సీ॥ గురువు చెప్పినబోధ గురినిల్పిచూడరా
దేహామే తానను దిగులుదొలగు
గురువు చెప్పినబోధ గురినిల్పిచూడరా
సంసారచింతలు సమసిపోవు
గురువు చెప్పినబోధ గురినిల్పిచూడరా
నేనుజీవుండను నెత్తివిడును
గురువు చెప్పినబోధ గురినిల్పిచూడరా
బ్రహ్మంబు నేనను భక్తి గుదురు

తే॥ గతభవంబునజేసిన కర్మవలన
గుణములన్నియు సరిగాను కూటమగును
కౌరవగుణములు గురియందు కుదురవనగ
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను 32

కనకంపుగట్టయిన ఘనరాతిచట్టయిన
గుడ్డివానికి భేద గుణములేదు
రంకునామంబొండె రామనామంబొండె
శబ్దంబు చెవిటికి సమముగాదె
పాలుగైనను నొండె పాషాణమొక్కటె
భేదమెరుగనియట్టి పిన్నలకును
భాగ్యంబునొండెయ భాగ్యంబునొక్కటె
మానసభ్రమగల మానవునకు

తే॥ యంత్రిణుంబులు మసలను యింతపేయు
మనసుమారినయుపిరెల్ల మనసుసఖులు.
ముఖ్యమగుదాని విదుకుము ముందుయనగ
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను 33

సీ॥ పీగుగ్గైబడి పేరాసనేద్వంగ
వెల్లిపోయినజీవి కేమియెరుక
యేడ్చియేడ్చియుగొంతు యెండిపోవుటేగాని
వెల్లిపోయినజీవి కేమియెరుక
క్రిందమీదనుపొర్లి గిజగిజలాడిన
వెల్లిపోయినజీవి కేమియెరుక
పకరికేమన మేద్వ వైనంబుదెలియక
మనకు నేడ్చెడివారు మహినిగలరు

తే॥ జన్మలో నెల్లమానవ జన్మమేలు
యనుటసత్యమనుమాట మనసుకెక్కె
గిట్టిమనుజుడుయెక్కడో యెరుగుకొరకు
ఆత్మనవిమ్మతి నారాయ ణార్యనిన్ను 84

సీ॥ ఒరులనునిందించ రొప్పుకొందురుగాని
తన్నుతానిందించి తరచలేరు
వేరుమాపులుజూచి వెతలుకొందురేగాని
తనచూపుతాజూచి తరచలేరు
యితరులమాటలు యెగతాళిజేసేరు
తనమాటతప్పులు తరచబోరు
యింకొకరిపడత లెంచబోదురుగాని
తనపడతలోతప్పు తరచబోరు

తే॥ పుట్టినప్పుడేయాబుద్ధి పట్టుబడిరే
బ్రహ్మవాదనవాదులు దుర్భరములైన
సుఖముగలిగించునురుప్పుని చూడుమనగ
ఆత్మసవిమ్మతి నారాయ ణార్యనిన్ను 85

సీ॥ అలసటేమియులేదు అరకదున్నగనాకు
నీయందు మనసును నిలుపలేను
కలకాలమైనను కల్పుతీయుదుగాని
నీయందు మనసును నిలుపలేను
కొడవలిచేబట్టి కోతకోయుదుగాని
నీయందు మనసును నిలుపలేను
వళ్లునొప్పులులేక వడ్లుదంచెదగాని
నీయందుమనస్సును నిలుపలేను

తే॥ ఆశమోసములెయోగ దన్నటులగాను
అన్యమాటలుసత్యంబు అంటనట్లు
నీదురూపంబునితరము నెరుగవనగ
ఆత్మసమ్మితినారాయ ణార్యనిమ్ము ౩౬

సీ॥ యనకొండఅంకమ్మ యీదూరిపోలమ్మ
ముందరిపొట్టెమ్మ ముంగరమ్మ
కనకదుర్గాంబమ్మ గట్టుకొండాలమ్మ
గంగమ్మ కాకమ్మ గంపలమ్మ
చెంచుకాటేరమ్మ చెలగికల్గొలమ్మ
వరయపిట్టాలమ్మ నాగలమ్మ
మహాలక్ష్మిమహాక్కాయి మారమ్మ చౌడమ్మ
పిల్లలకాటేరి పిక్కాలమ్మ

తే॥ యిట్టిదేవతలెల్లను యిలనుజేర
చిక్కనానయ్యచిక్కాన చిలుకరీతి
దిక్కుదెలియక దైవాల దేవుడనుచు
ఆత్మసమ్మితినారాయ ణార్యనిమ్ము ౩౭

సీ॥ గురుబోధయనగాను కుక్కలుగువులుగావు
యెండవసాకివతోడ వినుకతెఱుగ
గురుసేవయనగాను గుణమెంచవలెజీవ
తిరిపెగాండ్లను గాదు తిప్పికొట్ట
గురుభక్తియనగాను గుండెలదురనుజీవ
నల్లిచీమలగాదు నలిపిచంప
గురుపూజయనగాను గొప్పకష్టముజీవ
కోడిపెట్టలగాదు గొంతుగోయ
తే॥ యెందుకురజీవయికనైన యెఱుకగలిగి
నడువవలెనయ్యాహింసయే నరకమనుచు
శాస్త్రపద్ధతిచెప్పులకు చాటుచుండ
ఆత్మసమ్మతి వారా[illegible]న్న ౪౦
సీ॥ కామమానీకింత కరి[illegible]బేల
దానులకడనుండ ధర్మమగునె
మోహమానీవెఱ్ఱి మూర్ఖుబు నిడబోవు
పెద్దలయడనుండ బుద్ధియటవె
క్రోధలోభములార కోరివేడెదమిమ్ము
భక్తులయెడనుండ భావ్యమగునె
మదమత్సరములార మఱవకే మీపనుల్
సాధులయెడనుండ సరసమటవె
తే॥ చాలు చాలును మీతోడ సఖ్యమనుచు
గమనందున్న సజ్జనులజూచి
గానిశదలింపు దాతనీ వనుచుకోరి
ఆత్మసమ్మతి జూలాయ శాంతినిమ్ము॥ ౪౧

సీ॥ నీళ్లలోపలచేప నీరుగానదకినయట్లు
వెదుకనేల నిదేవు నెట్రమనస
వెన్న చేతనునుండ వెదుక నేతికి యేల
కరగబెట్టగ గాదమనస
స్వల్పగుణములు విడక నిల్పలేకనుయాశ
పరము దెలియగలేవు పందమనస
శ్రేష్ఠగుణములనీవు చెందివేయగలేక
తిరుగులాడకెవ్వ తిక్కమనస
తే॥ జలముగానక పూజల చెరగు రెల్లి
తిరిగి తిరిగియు నదులెన్ని దిగులుచెంది
కాలమంతయు గనలేక గడపెదనగ
ఆత్మవిస్మృతి నారాయ ణాఖ్యనిమ్న॥

వస్తువులలో పుచిప్ప భ్రమణి యొంటకుజాంభ
వెండియనుచును భ్రమయ వెండియగునె
యెండగాయు ముంగడ యెండమావులజాచి
నీరుగాభావించ నీరువగునె
సౌభాగ్యమున్నట్లు స్వప్నంబులోగన్న
నిదురలేచినతోడ నిజముయగునె
దారిలోపడియున్న త్రాడుతొక్కియుసర్ప
విషమెక్కెనని చెప్పి వెరువనిజమె
తే॥ భ్రమయెలేకున్న కలదంచు తలకగలిగె
భ్రమయె బయలందు మున్ముందు ప్రభవమొందె
భ్రమయులేకున్న బయలకు బయలెయనగ
ఆత్మవిస్మృతి నారాయ ణాఖ్యనిమ్న

సీ॥ తల్లిదండ్రులచేత తనువుద్భవంబాయె
తలచరాతలిదండ్రి దైవమనుచు
తలిదండ్రిలేకున్న తానులేడాయె
తెలియరామర్మంబు తేటపడగ
తలిదండ్రులెందుకో తనయులెందుకో చూడ
యెందుకీయేర్పాటు యెరుగరాదు
యెందుకు సుఖదుఃఖ మెందుకు జన్మంబు
అన్ని సంశయముగదా అపుడేయు
తే॥ యిట్టి సందేహమంతయు విడచిపెట్టి
ఘట్టిధైర్యంబు మనసందు గడియబట్టి
గురువు దరిజేర మోక్షంబు దొరుకుననగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 42
సీ॥ కల్లుత్రాగెడి దుష్ట కర్ముండు కర్ముండు
గడచునా యమలోక గతులుగాక
సారాయిపూరించు చపలుండు చపలుండు
పోవునా యమలోక పురముదాటి
పరస్త్రీలగోరెడు పాపుండు పాపుండు
కదలునా యమలోక గమెడిదాటి
సాపాటిలేరబడి నరపశ్వ నరపశ్వ
నడచునా యమలోక నరకమిడచి
తే॥ దుఃఖమీనాల్గు యమలోక దూతలయ్యా
వీటివిడిపింపు వీలును వెతుకరయ్యా
వీటివిడిపించ యమునికి వెతుకవనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 43

సీ॥ గురువుల నిందించు కుటిలుల కెరుకరొ
　　　　పరమగూఢంబైన పరమపదవి
పెద్దలనిందించు పందుల కెరుకరొ
　　　　పరమాత్మయనునట్టి భావ మెరుగ
యతులను నిందించు యెలుకలు యెరుకరొ
　　　　పరబ్రహ్మమనునట్టి పరమబయలు
వేదదూషణజేయు విధవల కెరుకరొ
　　　　సాధుల ఆనంద సౌఖ్యపదవి
తే॥ తారతమ్యంబు దెలియని తామసులకు
యెముడు వలవేశి యున్నాడు యెరుగరయ్య
నమ్మ నామాట న్యాయంబు ననుచు దెల్ప
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను. 44

సీ॥ కొవ్వుబట్టినవారి కొరలవేయు యముండు
　　　　నారాయణాయంచు నడువరాదె
దుర్మార్గనరులను దుండించును యముండు
　　　　నారాయణాయంచు నడువరాదె
కోపంబుగలవారి కోదండమేయించు
　　　　నారాయణాయంచు నడువరాదె
జారచోరులబట్టి చేరంపములగోయు
　　　　నారాయణాయంచు నడువరాదె
వేదశాస్త్రంబు లీరీతి విశదపరుప
పులులసమమంచు గుణముల పోల్చలేక
దిక్కుదెలియక నీవినా దిక్కటంచు
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 45

సీ॥ శమన కింకరులతో సంసారమునుజేయ
మరగి మఱచితిమయ్యో మదినిభక్తి
ఆలుపిల్లలువారె అన్నతమ్ములువారె
అక్కచెల్లెలువారె అంతుదెలియ
బాపమరుదులువారె బంధువర్గమువారె
ఆప్తమామలువారె అంతుదెలియ
పినతండ్రియెవరయ్య పెత్తండ్రి యెవరయ్య
పాలిస్నేహితులెవరో పారజూడు
తే॥ మంచిజ్ఞానంబుగలయట్టి మనుజుడైన
పాడుజేసియు యమపురము బంపగలరు
వేరు లేరయ్య కింకరులు వెతుకుమనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥ 46

సీ॥ భార్యపిల్లలుయెట్లు బ్రతుకుదురని యెడి
చింతమాత్రమెగీత చెరుపబోరు
యిగ్గ పాదుగుఅజాచి యేచ్చుచుండుటెగాని
తలవ్రాత తుడువను తరమె మనకు
కష్టమొచ్చినవేళ కడుదుఃఖపడుటేల
ముందుపెట్టినకష్ట మెందుబోను
యింతలేమిడినేను యెట్లాశ్చదముయన్న
పెట్టకున్నను పృథ్వి పుట్టబోదు
తే॥ యిప్పుడనుకున్న కార్యంబు యేమికద్దు
యెద్దివచ్చిన సమముగా నెంచవలయు
యిప్పుడైనను సుగుణంబు నెంచుమనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥ 47

సీ॥ యముడు బెట్టెడిబాధ యెట్లోర్చెదవునీవు
ఆలుపిల్లలునీకు అడ్డపడరు
యముడు బెట్టెడిబాధ యెట్లోర్చెదవునీవు
తప్పించబోరన్న తమ్ములెవరు
యముడు బెట్టెడిబాధ యెట్లోర్చెదవునీవు
ప్రాణస్నేహితులడ్డ పడగబోరు
యముడు బెట్టెడిబాధ యెట్లోర్చెదవునీవు
తప్పించరారయ్య తల్లిదండ్రి
తే॥ యొకరిమీదను యాపేక్ష యొకరికేల
కర్మశేషంబు యీతీరు గలిగెగాని
నీవు నిజమని నమ్మకు నిక్కమనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥

సీ॥ కోటికిపడిగెత్తి గొప్పబొందినగాని
మనసుతృప్తినిజెంది మానుకొనదు
వేదంబులునునాల్గు సాధించినను గాని
మనసుతృప్తినిజెంది మానుకొనదు
భూపతియైబుట్టి భూములేలినగాని
మనసుతృప్తినిజెంది మానుకొనదు
గొప్పగాబంగారు కొండలు దొరకినా
మనసుతృప్తినిజెంది మానుకొనదు
తే॥ మనసునకుచాలు భాగ్యంబు మహినిలేదు
పరమ ఆనందమును గూర్చు భాగ్యగురువు
దరినిజేరిన మనసుకు తనివిదీరునగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 48

సీ॥ అన్నవస్త్రములుగల్గ అణగియుండక మది
మురుగుగొలుసులటంచు ముచ్చటించు
మురుగుగొలుసులుగల్గ మోహంబునిడబోదు
రాళ్లకమ్మలుదుద్దు రవలగోరు
కంటెకానులుగోరు ఘనపతకముల్ గోరు
చంద్రహారములాది చాలగోరు
శక్తిలేకనుపుడమి చనిపోవునేగాని
మరణంబులేకుండ మానగోరు
తే॥ అహహా చిత్రంబుయిదియెన్న నలవియగునె
రాజ్యమంతయు రాగోరు రాకయున్న
తెలియరానట్టిదుఃఖంబు తీరదనగ
ఆత్మవిస్మృతినారాయ ణార్యనిన్ను 54
సీ॥ ద్రవ్యంబు లేదంచు తత్తరపడబోకు
ధనమదాంధములుగల్గు తాళుమనస
సౌఖ్యములు లేవంచు సొలయనేలమనీవు
యెపుడు జూచిన భయ[illegible] బెరుగుమనస
పిల్లలులేరంచు పేరాసనీకేల
ధనము బుట్టగనేమి మంచిగలిగె
యశము లేదంచును అతిచింతనీకేల
మనుజుల మెచ్చుకోల్ మనకునేల
సీ॥ యిన్నిరూపంబులెత్తియు యింతమాయ
యొక్కనియ్యాదు అచలంబు యెరుగనీదు
తొలగి నడువర సౌఖ్యంబు దొరకుననగ
ఆత్మవిస్మృతి నారాయ ణార్యనిన్ను॥ 5

సీ॥ లిఖితమయ్యెడియుండు లేములొచ్చెడు వేళ
అనుభవించక తీరదయ్య మనకు
సుఖదుఃఖములు రెండు జొరబారు వేళలో
అనుభవించక తీర దయ్య మనకు
లాభనష్టంబులు లభ్యమయ్యెడి వేళ
అనుభవించక తీర దయ్య మనకు
గౌరవంబపకీర్తి ఘటియించు వేళలో
అనుభవించక తీర దయ్య మనకు
తే॥ దైవము విధించునీ రెండు తప్పబోవు
ఒక్క తీరున కాలంబు నుండుటరుదు
ఎపుడు విడదయ్య కర్మంబు నెవరికైన
ఆత్మసమ్మతి నారాయణార్య నిన్ను 52

సీ॥ నొసట వ్రాసిన వ్రాలు నొక తీరుగానుండ
కొంత భాగ్యంబు కూడగలదె
ముందటికర్మంబు మూలమిప్పుడు రాగ
భగవంతుదిట్టిన ఫలముగలదె
ఆర్యులాడెడి మాట అపహాస్యము చేయు
పాపరాశికి మంచి బ్రతుకుగలదె
పరమాత్ముడే పాటి పక్షపాతియు గాదు
నీవిచ్చినంతయే నీకునిచ్చు
తే॥ పంచభూతంబులకు పైన బరగువాడు
యింద్రియంబుల చేష్టల నెరుగువాడు
రాత్రిపగలును లేని రారాజనంగ
ఆత్మసమ్మతి నారాయణార్య నిన్ను 53

సీ॥ మట్టిగుంటను బెట్టి మన్నుగప్పెడిమేను
సబ్బుబిళ్ళలతోటి స్నానమేల
కుక్కలు భక్షించు కుక్కబొమ్మకు నేల
పట్టంచు ధోవతల్ పరుపుదిండ్లు
కట్టెపుల్లలు పేర్చి కాల్చివేసెడిమాయ
ఘటముకేలనుకీర్తి గౌరవములు
నెత్తురు మాంసంబు నిండు బొమ్మకు నేల
బంగారు నగలను బాగుబెట్ట

తే॥ యేహ్యమనుచును మర్మంబు నెరుగబోరు
తెలియలేరయ్య మాయను తొలుగలేరు
యిట్టిబూటక మెరుగుట యెవరొయనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 50

సీ॥ తలిదండ్రులకువెల్ల దహనకర్మలుచేయు
తనయునికేమైన దడుపుగలదె
తనయాదువారంత తనయెదుట మృతినొంద
మనగతియేమంచు కనగలేరె
పక్కలోనున్నట్టి బాలుండుచనిపోవ
జననికేమైన జంకుగలదె
పోయెపోయెనటంచు పొర్లాడుటయెగాని
యేమిచిత్రమటంచు నెరుగబోరు

తే॥ యిట్టికపటంబు గల్పించు యీశుడెవడొ
కపటసూత్రంబు యెంగెడి ఘనుడెవండొ
సర్వమయుడవునీవె సర్వంబుగనుచు
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 51

సీ॥ తనువు నూంనబాయె తన్వి యెవ్వారోయంచు
తర్కించుచుండుటే తారకంబు
రూపంబు లేదంచు రూఢి తెలిసి నెన్క
సాధించవూనుటే సాంఖ్యమగును
చెల్నమేమియులేక చెవఁకుండగ నిల్వ
అమనస్కయనగాను అదియెనుమ్ము
అదియె జీవన్ముక్తి అదియె పరిపూర్ణంబు
అదియెం బ్రహ్మయిక్యంబు అనుట బుధులు
తే॥ ఇట్టి పరిపూర్ణ మహిమను ఎరుగు నరులు
జన్మ జన్మంబునకుగాని జరుగబోరు
నిక్కమనగను ఈబాట చిక్కుకొరకు
ఆత్మసమ్మతి నారాయ ణార్యసిన్న॥ 80

సీ॥ ముద్రలోపల బయల్ ముందుగన్పడుగాని
సర్వంబు బయలంచు చాలబోదు
ముద్రటంచును మనము మురియుచుండుటెగాని
ఎగుడు దెగ్గుకు గంత ఎత్తురీతి
వేరువస్తువు జూపు పెట్టిముద్రలు నేల
తనుతాను జూచుటే తగినముద్ర
తప భార్యనిడవాడి తగినట్టి పనియంచు
విటకత్తె పొందుకై వెతకినట్లు
తే॥ సుఖము లేకున్న గొప్పకు సుఖమటంచు
ఏడ్చుచున్నారు నిజమును ఎరుగలేక
బయలు కన్యంబునంతయూ బాధయనగ
ఆత్మసమ్మతి నారాయ ణార్యవిన్న 81

సీ॥ కోపంబుయనియడి ఘోరమృగముజంప
గడ్డంబు బెంచిన ఘనుడవీవె
కామక్రోధంబనెడి కాఱు పులులనుజంప
కాషాయమునుగట్టు ఘనుడవీవె
మదమత్సరములను మదపు టేన్గుల జంప
రుద్రాక్ష దాల్చిన రుద్రుడీవె
మోహ లోభములను మొనగాండ్ర జతజంప
విభూతి పూసిన వీరుడీవె
తే॥ పెంచవలెనన్న గడ్డంబు బెంచవచ్చు
పూయవలెనన్న భూతిని పూయవచ్చు
నిలుపలేరయ్య గుణములు నిక్కమనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥ 56

సీ॥ ఇంద్రియంబులమత్తు హీనపరచియొకడా
వేమనార్యులుభువి వెలయగలిగె
ఇంద్రియంబులమత్తు హీనపరచియొగడా
బ్రహ్మంబు సిద్ధయ్య బడసె కీర్తి
ఇంద్రియంబులమత్తు హీనపరచియొకడా
తరిగొండ వెంగమ్మ పరముజేరె
ఇంద్రియంబులమత్తు హీనపరచియొకడా
మస్తాను హజరత్తు మహినివెలసె
తే॥ రామదాసుడును కబీరు రమణమీర
జరుపుచున్నారు మహిమలు జగతియందు
గాన వైరాగ్యమిలయందు గాంచుమనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥ 57

సీ॥ మొంగలిపువ్వునుదెచ్చి మెంప్పి చేతికివ్వ
పెట్టవలసినచోట పెట్టబోడు
పిల్లికూనను దెచ్చి ప్రియముతో బెంచిన
పాలకుండనుదోఁచియు పంతమిడదు
ఉండ కుండగబోదు ఉల్లిగడ్డకు కంపు
పన్నీరు పూసిన బయలుపడును
లోకవాసనయనెడి లోభంబు చేనరుడు
పరమ ఆనందంబు పాదుజేయు
తే॥ ఉల్లికంపుకు పన్నీరు నోర్చనట్లు
చల్లపాత్రను నిలదోఁచియు పిల్లియట్లు
చలనమువకోడి అచలంబు తొలగుననగ
ఆత్మసమ్మతి నారాయ ణార్యనిన్ను॥ 58

సీ॥ యేమిరా యీనటన యెంచి చూడగ స్ఫుటన
ఉత్తమాటలుగావు ఉన్నదింతె
సిరిసంపదలు గల్గి చెలగుచుండెడివేళ
బంధులే యూరూర పారజాడు
కలిమిభాగ్యముతగ్గి కష్టంబులోనున్న
యున్నట్టి బంధువుల్ ఉత్తదాయె
చేతుల కష్టంబు చేయుచుండిననాళ్ళ
సతిసుతుల్ సేకింపు జరుగుగలరు
తే॥ శక్తిలేకను కష్టంబు సైపలేక
యాతకట్టియు చేబట్టి యూగువాడు
పలుకవివ్వరు నోరత్తి పాపమనగ
ఆత్మసమ్మతి నారాయ ణార్యనిన్ను॥ 59

సీ॥ అరయ ముద్రలు నైదు అంటిచూడక యున్న
ముక్తి లేదని యొకడు మురియుచుండు
శాంభవి షణ్ముఖి సారమెరిగిన జాలు
పనిలేని పాట్లని పలుకునొకడు
ఖేచరి భూచరీ క్రియ సాధకంబని
పట్టువిడువకుమంచు పలుకునొకడు
మధ్యలక్ష్యము చాల మంచిదియని చెప్పి
వాదుచుందురు మనుజ వరులు చాల
తే॥ వీటివల్లను బ్రహ్మంబు విదితమగునె
పంచముద్రల పట్టించు పరమముద్ర
ఎరుగవలెనన్న మీరయ యెదను నుంచి
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను ౮౨

సీ॥ అతిథి వాకిటజేర నరచి భిక్షము వేడ
ఆదరించుట గాదె అచల పదవి
కొట్టితిట్టియు తన్ను కోపించువారిని
ఆదరించుట గాదె అచలపదవి
తన శత్రువులనెల్ల తనకు మిత్రులటంచు
ఆదరించుట గాదె అచలపదవి
నొప్పించ కొరులను నొవ్వకుండగ తాను
ఆదరించుట గాదె అచలపదవి
తే॥ ఇట్టి సద్గురు దరిజేర యిడును కర్మ
అట్టిగురువులు దొరకుట యరుదవంగ
నీకు అన్యము నితరుల నెఱుగలేక
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥ ౮౩

సీ॥ సద్గురుదరిజేర సమసిపోవునుకర్మ
గాలిచే మేఘంబు కరగినట్లు
సద్గురు దరిజేర సమసిపోవునుకర్మ
పులినిజూచిన జింక పోవురీతి
సద్గురు దరిజేర సమసిపోవునుకర్మ
చీమగుంపునుయెల్లు చిమ్మినట్లు
సద్గురు దరిజేర సమసిపోవునుకర్మ
అగ్నిగాల్చెడి చిన్న అడవిరీతి

తే॥ పట్టవలెనయ్య సద్గురు పాదములను
నమ్మవలెనయ్య గురుమాట నమ్మకముగ
నడచువారలకీరీతి నరగుననగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 64

సీ॥ మోచేతికినిముద్దు మొగ్గిపెట్టగవచ్చు
తనవీపు తాజూచి తాళవచ్చు
తలవెంట్రుకలు లెక్క తరచిపెట్టగవచ్చు
చెవులతో మాటాడి చెలగవచ్చు
తలతోడ నిలమీద తావదువగవచ్చు
యెగురవచ్చును పక్షు లెగిరినట్లు
కండ్లులేకనుచూపు కానవచ్చునుగాని
యేటిలోపల యినుక యెంచవచ్చు

తే॥ జరుపలేరయ్య జాగ్రత స్వప్నరీతి
జరిపి నటియించు జనులకు జగతియందు
యెముడు దరిజేరరాడయ్య యెరయుమనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 65

సీ॥ ఘటములోపలనుండు ఘనత దెలియగలేక
బొమ్మలాటనుజూడ బోవువారు
ఘటములోపలనుండు ఘనత దెలియగలేక
భాగవతముజూడ బరగువారు
ఘటములోపలనుండు ఘనత దెలియగలేక
తిరుణాళ్ళకునుబోయి తిరుగువారు
ఘటములోపలనుండు ఘనత దెలియగలేక
మొలకరాళ్ళకు సాగి మొక్కువారు
తే॥ పెద్దలెందుకు యీరీతి ప్రేమతోడ
సెరుగజేసిన సౌజ్ఞను యెఱుగలేక
తిరిగులాడుట మనుజుల తిక్కయౌగ
ఆత్మనమ్మిత్రి నారాయణార్యనిన్న॥
సీ॥ కాంతనైననునేమి ఘనతనొందగలేదె
సక్కుబాయిగనుండు సరసులార
గాజులమ్మినసనేమి ఘనతవహించదె
చిక్కయ్యనెరుగరె శిష్టులార
బెస్తకులమునబుట్టి పేరుబొందగలేదె
కామమ్మయనునట్టి కాంతమహిని
కమ్మకులమునబుట్టి ఘనతవహించదె
కథవిల్పి లక్ష్మాంబ క్రమముగాను
తే॥ కష్టపడకున్న ఘనతను గాంచలేరు
దేహపోషణకష్టంబు త్రెంచివేసి
ఆత్మరక్షణ కష్టంబు అందుమనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్న॥

సీ॥ పరలోకమందున బాధలేకనుయున్న
అమ్మరనా హరిశ్చంద్రు డాలి సుతుని
పరలోకమందున బాధలేకనుయున్న
పోదురా పాండవుల్ పురమువిడిచి
పరలోకమందున బాధలేకనుయున్న
సిబిమేనికండలు చెండబోడు
పరలోకమందున బాధలేకనుయున్న
కొలుచునా బుధ... ... నలుదు

తే॥ మనసుసాక్షికి మీరిన మార్గమెల్ల
శాస్త్రపద్ధతిమీరిన చలనమెల్ల
నరకమోరన్న నరకంబు నరకమనగ
ఆత్మసమ్మతి నారాయ ణార్యనిన్న॥ ౭౯

కలిగెను సుతులంచు కడుసంతసంబేల
మరణమొందగదుఃఖ మూనమేల
భాగ్యమొచ్చెడివేళ బహుసంతసంబేల
దుఃఖమేలనులేమి దూకుచుండ
తనకు యవ్వనమంచు దౌర్జన్యమేలను
ముసలితనము రాగ మూల్గనేల
వాగ్ధాటిగలవాడు వదరిపలుకగనేల
వయసు మూదిరిన వెనుక వణుకనేల

తే॥ కోరినంతనె భాగ్యంబు కూడబోదు
కలుగవలెనన్న సుతులును కలుగబోరు
దారిద్ర్యంబు యివినమ్మ తప్పయనగ
ఆత్మసమ్మతి నారాయ ణార్యనిన్న ౮౦

సీ॥ యెఱ్ఱచీమలు నేతి కెగబారినట్లుగా
యెరుగనేరరు బ్రహ్మ మెట్టినరులు
యెఱ్ఱనీళ్ళకుచేప లెగబ్రాకినట్లుగా
యెరుగనేరరు బ్రహ్మ మెట్టినరులు
తేనెతాగుటకొరకు తిరుగు ఈగలరీతి
యెరుగనేరరు బ్రహ్మ మెట్టినరులు
పేదవారలుభాగ్య పేరాసబడురీతి
యెరుగనేరరు బ్రహ్మ మెట్టినరులు

తే॥ గంజికుండకు చీమలు కమ్మినట్లు
బురదలోపల మత్స్యంబు పూడినట్లు
కష్టమనియెంచి సుఖమును గాంచరనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 70

సీ॥ బ్రహ్మ క్షత్రియ వైశ్య పరగశూద్రులటంచు
పలికె వేదమునాల్గు భాగములను
వేదవాక్యమురీతి వెలయుటనిజమైన
నాల్గుజాతులుగల్గి నడువవలయు
నడచుటలేదయ్యె నాల్గువిధములుగాను
పదివేలు విధములై పరగగలిగె
యెక్కడి పదివేలు యెంచశక్యముగాదు
కోటానుకోటులై కూడగలిగె

తే॥ ఏమికల్పించె అవివేక మెంతజేసె
వేదవాక్యము తప్పునా వెఱ్ఱిగాక
పరమగూఢంబు నిదివీడ భాగ్యమనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 71

సీ॥ సాలెజంగమజాండ్ర సాతానిబల్జలు
గొల్లకమ్మలురెడ్లు కుమ్మరులును
భోగమీడిగతుర్క బుడబుక్కదొమ్మర
బండపాములయెరుక బ్రహ్మకులము
యానాదిచెంబడి యాలమకప్పలవడ్డి
కంసాలిమంగలి కమ్మరులును
బొందిలిబట్రాజు బోయసుకాలి
మాలమాదిగచెంచు మరాటిబెస్త
తే॥ రజకగంధళ్ళదాసర నిరాజ్యమందు
అరరెయీకపటనాటకం బరసిచూడ
పరగబొందెలేరు పరమాత్మయొక్కటన
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను 72

సీ॥ యెలుగులుయేనుగపులుల్ యెనుములెద్దులజిగిక
తోడేళ్ళుపందులు దుప్పులొంటె
కుక్కపిల్లులగాడ్దె గుఱ్ఱంబునక్కలు
సీమకుక్కచిఱుత సింహములును
గొఱ్ఱెకోతులుమేక కుందేళ్ళు మెంటవల్
కస్తూరిమృగములు కణుతలిఱ్ఱి
ముంగిసముచ్చంగి ముష్టిపందియుడుత
యుడుమతొండయుబల్లి నూసరెల్లి
తే॥ అరరెయీకపటనాటకం బరకిచూడ
పరగబొందెలువేరు పరమాత్ముడొక్కడె
ఆవెడివాక్యంబురీతిని నరయుమనగ
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను 73

సీ॥ కాకికోవెలచిల్క కౌజుకొంగయు నెమలి
గుడ్లగూబలుగద్ద కోడిచిలువ
పమిడికంటెపిచుక పాలపిట్టలులంకి
గోరంకికొక్కెర గూడబాతు
నల్లంచినక చిత్ర నారాయణాపక్షి
కంకణజీరంగి కంపకోడి
గిజిగాడిసాళువ గిన్నికోళ్ళను డేగ
పొట్టిబాతులుగువ్వ జోరవణను
తే॥ అరరెయీకపటనాటకం బరసిచూడ
పరగబొందలు వేరు పరమాత్ముడొక్కడే
అనెడివాక్యంబురీతిని అరయుమనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను 74

సీ॥ వెలగవేపియు వేప వెదురుచింతయుజువ్వి
మఱ్ఱిదిర్శనమునగ మామిడవిశె
చందనముచందనము చొకబూరగమద్ది
పొన్నపొగడలు నిమ్మ పునుగుజామ
టేకిటూకియు తుమ్మ టెంకాయకుంకుడు
నేరేడుమారేడు నెద్దివద్ది
పనసరేగును తాడి పచ్చారిగన్నేరు
అరటియీతయువిప్ప ఆరెగొట్టి
తే॥ అరరెయీకపటనాటకం బరసిచూడ
పరగజన్మంబునొక్కటే ఫలితమేదు
అనెడివాక్యంబురీతిని అరయుమనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను 75

సీ॥ గర్భిమూగఘుమ కుంటి గుజ్జారితనమును
చెముడు నడ్డియుగూను చిజ్జిలలు
యెచ్చిపిచ్చియు వెట్టి యెతిమత హైత్యము
గొండ్రాలునత్తియు గుబలకమ్మ
మందమతిమూకత్వ మరుపుసంగియురంకు
తొట్టి మొర్రియు బొల్లి దొంగతనము
కఠినముదుర్మార్గ కపటంబులివిగల్గు
పాపకర్మకులభ్య ఫలితమిదియు

తే॥ అగరెయీకపటనాటకం బరసిచూడ
పరగజన్మంబునొక్కటే ఫలితమేరు
అనెడివాక్యంబురీతిని అరియుమనగ
ఆత్మసమ్మతినారాయణార్యనిన్ను

సీ॥ శాంతశమదమంబు సత్యంబునగుణంబు
సిరియుసంపదమంచి శివునిభక్తి
నిశ్చయముఆనంద నిపుణతనిష్కపటము
నీమంబువ్రతములు నిత్యమానంద
భూతదయాజ్ఞాన పుణ్యదానంబులు
భేదరహితముచాల బీదరక్ష
దేహసౌందర్యంబు తెంపునుధైర్యంబు
పుణ్యకర్మకుఫలము పుడమినిదియె

తే॥ అరరెయీకపటనాటకం బరసిచూడ
పరగజన్మంబునొక్కటే ఫలితమేరు
అనెడివాక్యంబురీతిని అరయుమనగ
ఆత్మసమ్మతినారాయణార్యనిన్ను

సీ॥ యీడపగాలికి సీతాకురాలునా
చలిగాలికోఁకునా చప్పురాయి
ఊగగట్టునెమాని ఉపెంతప్రాపులతోడ
నాలకబోవునెగ జమ్ము శుసకముసకు
ముకపోవునెగి తెగరుబాకులతోడ
వెక్కబారునెతరుల్ వెండికరచి
చేఁతో విసరంగ చెమరుసేమేఘంబు
భూమిరుకపలునె పురియువార్వ
నాత్రసేవన అపరోక్ష జ్ఞానిగానుపుడు
చలసముకుసేపాయము తొలగపోదు
కోటికోకర్లు యీతీరు కపుసుసనగ
ఆర్తసంరక్షిత నారాయణ దాస్యనిన్ను 78

సీ॥ అలహాంశ్చింద్ర కాగాధినందనుం
డెట్లయ్యె మిత్ర డెంచిమాడ
నతడెంతెసిమిత్ర డెనిభానముందున
గొల్లయ్యెనోకట్ట యెంతచెప్ప
గోపన్నకుమిత్రు గొప్పగాతానువు
డెట్లయ్యెనోకట్ట యెంతచెప్ప
సారంగకాయనం జననంచుచిత్రాంగి
నెట్లయ్యెనోకట్ట యెంతచెప్ప
తే॥ తప్పలేకున్న కర్తని డెందలేదు
గానతత్వని మిత్రుగా గాంచపలయు
శాంతముననున్నవిరుదెపో జగతియనగ
ఆర్తసంరక్షిత నారాయణ దాస్యనిన్ను 79

సీ॥ నూతిబెజ్జమునందు జొప్పించవంటెను
సాధ్యంబుగాదయ్య జగతియందు
గోవుపాలనుపిండి గోసంటికెక్కించ
సాధ్యబుగాదయ్య జగతియందు
తనకుగల్గినసుతుల తనలోననిమిడింప
సాధ్యంబుగాదయ్య జగతియందు
కోటివెల్లువత్రిప్పి వెనుకకుసడపించ
సాధ్యంబుగాదయ్య జగతియందు

తే॥ షడ్గుణంబులువీటితో సమముగాదె
గుణములారుటెనిలయందు కూల్చివేయ
జన్మరహితంబునిలయందు జయమసంగ
ఆత్మనమ్మితి నారాయణార్యనన్ను॥ [illegible]

సీ॥ బ్రహ్మాండమంతయు పాలించుపరమాత్మ
జీవుడనేనంచు చెప్పగలిగె
ఆనందమునునెపుడు అనుభవించెడిబ్రహ్మ
జౌననిదుఃఖబు అందగలిగె
రూపనామములేని రూపాంతకుండిల
ఖండరూపముతెత్తి గడుపగలిగె
యేవికారములేని యేకాత్ముఁడుండిల
అఖిలవికారంబు లంటగలిగె

తే॥ తెలిసితెలియనివారికి తెగనిగొడవ
తెలియవలనయ్యగురునిచే తేటపడగ
తెలియనటువంటివారికి తికమకయనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను [illegible]

సీ॥ అయోధ్యవిడిరాము డడవికేగినరీతి
పరిపూర్ణమిడియాత్మ బయలుదేర
నళరాజు ఋతుపర్ణు నమ్మికొలచినయట్లు
అజ్ఞానమునకొగ్గి ఆత్మయుండె
చండాలుడాహరిశ్చంద్రుదిట్టినయట్లు
జాత్మయింద్రియములకు నణగియుండె
శివరూపమునుమాని దక్షుని కైవడి
ఆత్మమాంసపు దేహ మందగలిసె
తే॥ నళుడుతనరాజ్యపదవికి నరగినట్లు
మరలమహినేలుహరిశ్చంద్రు మారుగాను
జరుగవలెనయ్య యిహమిడచి సత్యమనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 82

సీ॥ మహిమీదభాషలు మతములెన్నగమనకు
తరముగాదిలలోన తరచిచూడ
కన్నడమింగ్లీషు ఘనతురకము తెనుంగు
అరవసంస్కృతభాష లవనిలోన
శివబౌద్ధపాషండ శ్రీవిష్ణుమతములు
క్రైస్తుమహమ్మదు క్రమము గాను
రామానుజాహిందు రాజమతములుయంచు
పలుకుజనులకులేదు పరమపదవి
తే॥ యిట్టిమతభాషలిలయందు యెంచలేరు
మతములెన్నయినగుణముల మాన్పలేవు
మతములేనట్టిదేజ్ఞాన మహిమయనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 83

సీ॥ మనసునిలుకడకేరు మార్గంబుగనుగొన్న
ఇతరమతములతాను యెంచబోడు
మనసునిలుకడకేరు మార్గంబుగనుగొన్న
అనృతంబులనాడ అరుగబోడు
మనసునిలుకడజేరు మార్గంబుగనుగొన్న
అన్యజీవులజంప నరుగబోడు
మనసునిలుకడకేరు మార్గంబుగనుగొన్న
తనువుశృంగారంబు తాల్చబోడు

తే॥ కానినిటువంటిదారిని గాంచువారె
పెద్దలగుగాని తరుల పిలువరాదు
అనుభవంబునుమాటల కందదనగ
ఆత్మనమ్మిక నారాయ ణార్యనిన్న॥ 84

సీ॥ పంచభూతమువల్ల పంచేంద్రియములారయ
పరగనైదునుత్రప పంచమారయ
కన్నుముక్కునునోరు కర్ణంబుకాయంబు
పంచాక్షరనుచును పలుకుబుధులు
పంచాక్షరమునెప్డు పఠనచేయుచునుంటె
అయిదునుతమచేత అణుగగలవు
అయిదునొకటిగజేయు అతడెపోజగజెట్టి
పట్టినయీపట్టు పట్టవలయు

తే॥ యిట్టిమర్మంబుతెలియుట కిలనుజనులు
భూతిరుదాక్షిజడలను పొందుగోరు
వున్నలేకున్ననొకటియైవుండునవగ
ఆత్మనమ్మిక నారాయ ణార్యనిన్న॥ 85

సీ॥ రుద్రాక్షలకు జ్ఞాన రూపంబు కలదన్న
గజరాజు రుద్రాక్ష కట్టలేదు
భూతిబూసిన జ్ఞాన పూర్ణులౌనని యన్న
సారంగధరుడెప్డు సలుపలేదు
జడలు పెంచుటవల్ల జన్మరహితంబన్న
జనకజ డేపాటి జడలు పెంచె
కాషాయములవల్ల కల్గు మోక్షంబన్న
కట్టెనా మార్కండు ఘనుడు ముందు
తే॥ కోర్కెలో వేయు వేషంబు కుటిలమన్న
తనకు తావచ్చు వేషంబు తాల్పవలయు
కపటవేషంబు నిజమును గాంచదనగ
ఆత్మనమ్మితి నారాయణార్య నిన్ను 86

సీ॥ అత్తమామను దిట్టి అవని బ్రతుకుటకన్న
వనవాటిదినిజీవ మొదలవచ్చు
మగని మరదులదిట్టి మసలుచుండుటకన్న
భక్షించగ క్ష్వేళము పప్పుమేలు
అన్నదమ్ములదిట్టి అవని బ్రతుకుటకన్న
పురిపేనుకొని భువి నొరగవచ్చు
పాపాత్ములను పేర బరగుచుండుటకన్న
పరులెరుగక నుభావి బడుట మేలు
తే॥ పురుష స్త్రీ జాతులెవ్వరైన పుడమినిట్టి
జీవనము గోరి నిలనుండు జీవికన్న
త్రాగుటయు మేలు విషమును ధరణియనగ
ఆత్మనమ్మితి నారాయణార్య నిన్ను॥ 87

సీ॥ శివశివా శివశివా శివశివాయనువారు
శివలోకమందునా చెలగుచుండు
హరిహరీహరిహరీ హరిహరీయనువారు
వైకుంఠపురమునా వరలుచుండు
రామరామా రామ రామయ్యాయనువారు
పుణ్యలోకమునందు పొరలుచుండు
కృష్ణకృష్ణా కృష్ణ కృష్ణయ్యాయనువారు
విష్ణులోకమునందు వెలయుచుండు
తే॥ జగతిలోపలగలయట్టి జనులలోన
నెవ్వరైననుసీరీతి వెనరుగల్గి
భజనచేసిన సౌభాగ్య పదవియనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ ౮౩

సీ॥ భక్తులగాపాడి పదవులిచ్చెడిదివ్య
నారాయణెల్లప్డు నమ్మరయ్యా
సాధులగాపాడి సౌఖ్యంబులిచ్చెడి
నారాయణెల్లపుడు నమ్మరయ్యా
దాసులగాపాడి దరిచేర్చుదేవుడు
నారాయణెల్లపుడు నమ్మరయ్యా
కవివరులగాపాడి కరుణజూచెడిస్వామి
నారాయణెల్లపుడు నమ్మరయ్యా
తే॥ భాగ్యభోగంబులిలగోరు పాపజనులు
మోక్షమనసెద్ది నెరుగరు మూఢజనులు
కష్టైకడ తేఅమార్గంబు గాంచరనగ
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను ౮౪

సీ॥ కోడిపెట్టతో సమము గురువుగా నెంచుకో
కోడిపిల్లలు శిష్య కోటులెంచు
వేదవాక్యముల వీడి వెరువుదిబ్బలు త్రవ్వి
తమపిల్లలకునిచ్చు తత్వబోధ
అజ్ఞానమను గద్ద నటుదూరమున జూచి
భద్రమనిపిల్లలకు భయముదీర్చు
పాలియమొచ్చినతోడ పారద్రోలును గాని
పిల్లగద్దకుమధ్య పెట్టబోదు
తే॥ మంచిహితగురుశిష్యుల మహిని గాంచి
కలిగిస్వాతబుద్ధిపరమును గాంచువరకు
వీడదుసద్గురువునీ వెరుగుమనగ
ఆత్మనమ్మ్రుతినారాయ ణార్యనిన్ను 90

సీ॥ రాజ్యంబులేలిన రాజులందరుయేరి
మనముచ్చటలుయెంత మానరయ్యా
గ్రంథంబులన్నియు కల్పించుకవులేరి
మనముచ్చటలుయెంతమానరయ్యా
మాటతప్పనియట్టి మహిపతులేరయ్యా
మనముచ్చటలుయెంతమానరయ్యా
వైద్యోండ్లుబ్రతికిన వేత్తలందరుయేరి
మనముచ్చటలుయెంత మానరయ్యా
తే॥ అట్టిమహనీయులందరు అరగినారె
మాలపోలికిపూరిలో మాటలేల
అనెడిసామ్యంబుమనబ్రతుకు అరయుమనగ
ఆత్మనమ్మ్రుతినారాయ ణార్యనిన్ను 91

సీ॥ కాళ్లు చేతులు లేని కరిమొండెమైనను
బ్రతుక జూచును యోర బహుదినాళ్లు
సిరిసంపదలు పోయి చీకాకుపడుచున్న
బ్రతుక జూచును యోర బహుదినాళ్లు
తినుటకన్నము లేక తిరుపమెత్తుచునున్న
బ్రతుక జూచును యోర బహుదినాళ్లు
ఐశ్వర్యమును బోయి అపకీర్తిపాలైన
బ్రత్కుక జూచును యోర బహుదినాళ్లు
తే॥ యిదియె జన్మంబునకు నోర హేతువయ్యె
యింత తాపత్రియమె గాని యిడదు యమడు
చచ్చువారలు పూర్వకె చావరనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 92

సీ॥ కులకాంతశయ్యపై కూడియుండెడివేళ
పాలుమాలిక చేయు పాడునిద్ర
పరస్త్రీలశయ్యపై పవ్వళించినయపుడు
అంతులేదురనిద్ర అంటరాదు
పద్మాసనము వేశి పరమాత్మ స్మరియింప
అప్పుడె మురపించు ఔరనిద్ర
చోరత్వమునకెళ్లి సొత్తు లెదకెడివేళ
భస్మమైపోవునా పాడునిద్ర
తే॥ జ్ఞానమునకు నజ్ఞాన కాండమునకు
మంచిమాటకు నిలచెడ్డ మాటలకును
చలము గలదన్న నివి రెండు సవతులవగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 93

సీ॥ బాల్యమందున నాట పరుగులెత్తుచునుండు
తీరికెప్పుడు లేదె తిక్క మనస
యౌవ్వనంబున స్త్రీల యాగడంబులనుండు
తీరికెప్పుడు లేదె తిక్కమనస
కౌమారమునగల్గు కర్మసంసారంబు
తీరికెప్పుడు లేదె తిక్కమనస
వార్ధిక్యమందున వణకు గొణుగులనుండు
తీరికెప్పుడు లేదు తిక్కమనస

తే॥ యిట్టి జన్మంబునందజ్ఞాన మిడువకున్న
తీరికెంకెప్పుడుండునే తిక్కమనస
మంచి గలిగించు గురు వెదుక మార్గమునగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను

సీ॥ కవి వ్రాసి నుతికెక్కి ఘనత బొందినగాని
మనసునిలుకడలేక మంచిలేదు
రామకోటియు వ్రాసి రామభజనలు చేయ
మనసునిలుకడలేక మంచిలేదు
అమరనిఘంటువు అరమెరిగినగాని
మనసునిలుకడలేక మంచిలేదు
గోదానభూదాన కోట్లుచేసినగాని
మనసునిలుకడలేక మంచిలేదు

తే॥ కోర్కెతో చేయు ధర్మంబు గొప్పదైన
కొద్దిఫలితంబుమాత్రము కూడివచ్చు
భగవదార్పితముగ జేయ ఫలమనంగ
ఆత్మనమ్మితి నారాయణార్య నిన్ను

సీ॥ చీట్లాటపైమది శివునియందుంచిన
 చిక్కదా మోక్షంబు చిటికెలోన
పరస్త్రీలపై ప్రేమ పరమాత్మపైనుండ
 చిక్కదా మోక్షంబు చిటికెలోన
గృహకృత్యములయాశ గురునియందుంచిన
 చిక్కదా మోక్షంబు చిటికెలోన
ఐశ్వర్యములదయ ఆత్మయందుంచిన
 చిక్కదా మోక్షంబు చిటికెలోన

తే॥ చోరుడొక్కడుకిందంబు చొచ్చువేళ
నెంతజాగ్రత్తనుండునో యెరిగినీవు
యింద్రియంబులనారీతి నెరుగుమనగ
ఆత్మనమ్మితి నారాయ కార్యనిష్ఠ॥ 96

సీ॥ సతినుతులపోషించ సకలపాపముజేయు
 చచ్చిపోయినవెనుక చాకు లెవరు
ధనధాన్యములుబహు తాపంబునను దాచు
 తానుచచ్చినవెనుక దాచు లెవరు
ప్రాణస్నేహితులంచు బహుసంతసమునుండు
 జీవమిడిచినతోడ స్నేహ మెవరు
భార్యతప్పులుచేయ పగబట్టిసాధించు
 పరలోకమున కేగ భార్యయెట్లు

తే॥ అష్టబంధనలోకట్టె నారమాయ
పక్కబంధనమిడదీయు పరకుచాల
కష్టమిక లేదు సులభంబు గాంచుమనగ
ఆత్మసమ్మతినారాయ కార్యనిష్ఠ [illegible]

సీ॥ ఆలుపిల్లలుతనకు అంగియుండకయున్న
సంసారమదిగొప్ప సాగరంబు
అన్నదమ్ములుతనకు అంగియుండకయున్న
సంసారమదిగొప్ప సాగరంబు
సిరిసంపదలుబోయి చిక్కులొచ్చినతోడ
సంసారమదిగొప్ప సాగరంబు
ఓదతసమున భాగ్య పేరాసగలిగిన
సంసారమదిగొప్ప సాగరంబు

తే॥ సప్తజలధులనీదియు దైవవశము
యిట్టిసంసారమొక ఘంటయీదరాదు
ధనమునుయీకష్టమును దీర్చ దైవమనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను ౯౭

సీ॥ కాశిరామేశ్వరం కాళహస్తియుకంచి
తిరుపతరుణాచల తిరువళూరు
శ్రీశైలవిరుపాక్షు శ్రీపండరీపురి
సంఘంబుమధురయు తుంగభద్ర
పాపవిమోచనా బదారిచలంబును
త్రిపురాంతకముకోటి తీర్థవాది
శ్రీరంగమయోధ్య శ్రీరామతీర్థంబు
మంగళగిరింఢిల్లి గంగయమునగ

తే॥ తిరిగిచూచుటమంచిదే తెలివిగల్గి
యేమియీస్నానఫలితంబు యేమియుంచు
రెండుకేస్వరచిరో పెద్ద లెరుగుమనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను ౯౮

సీ॥ రాచకురుపులు మేహ రణగండులును తీట
గజ్జిదురదయు పైత్య గావరోగము
తలనొప్పి జ్వరములు దామరకజన్నెలు
కడుపునొప్పియు క్రల్వ కంఠకలక
కీళ్లనొప్పులు లూట్లు కీసుతుపోటు మజలుబు
మలబద్ధకము చురుకు మడిమిపోట్లు
పెద్దరోగము చచ్చు పిత్తవాతంబులు
శూలనొప్పులు పోడలు నుల్లదిండ్లు

తే॥ చీము నెత్తురు మాంసంబు చేరినట్టి
యిట్టి జన్మంబుపై మోహ మెంతగలిగె
మత్తునిదువఱకునిది దెలియ మరుగుయనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 100

సీ॥ ధనముసంపాదించి ధరమేటియౌనన్న
అలకుబేరునికన్న అధికమున్న
చదువుచదివియు జగతి సాధించవలెనన్న
శారదతోసాటి చదువబోరు
సౌందర్యమునకేను జగతికెక్కుడయన్న
మన్మథునసరియూపు మహిని లేరు
భుజబలాఢ్యముచేత భువిని నేలెదమన్న
సమయకుండునెకాలపు యముని చేత

తే॥ ధనము శౌర్యంబు చదువుకు ధరణిలోన
అధికుడని చెప్పలోకంబు అంతులేదు
వరగ ప్రహ్లాదవరదయే పడపియనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 101

సీ॥ ధనధాన్యములమది తగలకుండినగదా
గురువులమేమంచు కులుకుటకును
అగనిక నరకము పెండి కాశనిడచినగదా
గురువులమేమంచు కులుకుటకును
వాశువీరనునట్టి వైరమిడచినగదా
గురువులమేమంచు కులుకుటకును
జింహాగుహ్యము రెండు చెదరకుండినగదా
గురువులమేమంచు కులుకుటకును
తే॥ యిదియొఅజ్ఞానమనునట్టి దిలనుమాయ
జీవుడనుపేరుదీనికే చెలగుచుండు
వీటివిడిపించ దేవుడై వెలయుననగ
ఆత్మసమ్మృతి నారాయ ణార్యనిన్ను 102

సీ॥ మంచిమాటలుబైట మాట్లాడగనువచ్చు
కపటంబుమదిలోన కలుగవచ్చు
పరులకుధర్మంబు బాగచెప్పగవచ్చు
తామబీదలగొట్టి తరుమవచ్చు
శాస్త్రపద్ధతులంత చదివిచెప్పగవచ్చు
తానునుగుణములేక తప్పవచ్చు
గురుపుత్రులటంచు కులుకుచుండగవచ్చు
జారచోరములెల్ల జరుపవచ్చు
తే॥ మాటలెప్పుడు కపటంబు మాన్పలేవు
చనువులెప్పుడు గుణముల చంపలేవు
వకరకోరకేయు వేషంబు వలదనంగ
ఆత్మసమ్మృతి నారాయ ణార్యనిన్ను 103

సీ॥ మేమధికమంచును మిట్టిపడు వేళను
మరణంబు లేకుండ మానగలరె
మేమధికమంచును మిట్టిపడు వేళను
మలమూత్రములు రాక మానగలరె
మేమధికమంచును మిట్టిపడు వేళను
మానవదేహము వీడ మాన్పగలరె
మేమధికమంచును మిట్టిపడు వేళను
ఇంద్రియవ్యాపార మీడగలరె
తే॥ జననమరణంబులును సర్వజనులకొకటె
అగ్నినీరుకు పృధివికి అంటులేక
నరులకంటన సాధులు నగుదురనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 104
సీ॥ మేలుకొను మోజీవ మేలుకొను మోజీవ
చూపుతక్కువగాక చూడునపుడె
మేలుకొను మోజీవ మేలుకొను మోజీవ
కరచరణములు పుష్టి గలుగునాడె
మేలుకొను మోజీవ మేలుకొను మోజీవ
చెవులకు శబ్దంబు చేరునాడె
మేలుకొను మోజీవ మేలుకొను మోజీవ
తెరువుమరుపులులేక తిరుగునాడె
తే॥ పూతక్రయము చేపట్ట కుండునాడె
పక్కమంచంబులో చేర కుండునాడె
మేలుకొను వాడు జగమున మేటియనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 105

సీ॥ లాలిపాదజదివ్య లాలిపాదవేజీవ
లాలినారాయణా లాలియంచు
లాలిభక్తులపాల లాలిరత్నముమాల
లాలినారాయణా 'లాలియంచు
లాలివరములదొరవు లాలిగురువులగురువు
లాలనారాయణా లాలియంచు
లాలిముక్తికిదాత లాలియుక్తికిదూత
లాలినారాయణా లాలియంచు

తే॥ లాలిఘనోపరమానంద లాలిలాలి
లాలిపరిపూర్ణగుణనిధి లాలిలాలి
అనెడిపుణ్యులు మోక్షాని కర్హులనగ
ఆత్మసమ్మృతినారాయణాఖ్యనిష్ఠ 106

సీ॥ అజ్ఞానమును బాపి, ఆనందమొసగెడి
గురుస్వాములారతి కొనుడుకొనుడు
జీవభావము బాపి చెలగి బ్రహ్మము జూపు
గురుస్వాములారతి కొనుడుకొనుడు
వూర్ధ్వధోలోకంబు వుపముదెల్పెడిస్వామి
గురుస్వాములారతి కొనుడుకొనుడు
జన్మరహితముగల్గ జాడదెలిపెడిదేవ
గురుస్వాములారతి కొనుడుకొనుడు

తే॥ కొనుడువో స్వామిహారతి కొనుడుకొనుడు
పద్చక్రరూపగుణమాయ ప్రజ్ఞయునెడి
వల్లెరమునందు హారతి పట్టుమనగ
ఆత్మసమ్మృతినారాయణారనిష్ఠ 107

సీ॥ పెనుమల్లివంశంబు మునిపాల గోత్రజు
పంటకులంబున పరగుచుండు
రమణసుబ్బారెడ్డి కి పుత్రకుడను నేను
ఆగాత్రిత్మజుడనూర, యాఖ్యుడగుదు
నారాయణార్యనీపేర నీశతకంబు
గావించితినిగాని, కవినిగాదు
గురువుచెప్పినమాట మరలిచెప్పితిగాని
గొప్పమెప్పులుగోరి చెప్పలేదు
తే॥ వాదభేదంబు క్రోధంబు వదలువరకు
నేనునీవనుతత్వంబు నిలుచువరకు
దేవయీశతకమున్నీవు గావుమనుచు
అత్మసమ్మతి నారాయ ణార్యనిన్ను

శ్రీ

(నారాయణార్య శతకము)

సంపూర్ణము



సింహపురి ముద్రాక్షరశాల, నెల్లూరు.